సాక్షి
ప్రకాశం

సోమవారం । 22 । ఏప్రిల్ । 2024



తురిమెళ్లలో టీడీపీకి షాక్

కంభం మండలంలోని తురిమెళ్లలో ముస్లింలు టీడీపీకి షాక్ ఇచ్చారు. 120 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. - 8లో..



ఎన్నికల అధికారుల కళ్లకు గంతలు

తర్లుపాడు మండలంలో ఎన్నికల అధికారులు కళ్లకు గంతలు కట్టుకుని తిరుగుతున్నట్లు ఉంది. పసుపు రంగు ఉన్న ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నా పట్టించుకోవడం లేదు. - 8లో..

గరిష్టం/కనిష్టం
42/25

వాతావరణం

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వాతావరణం ఉక్కపోతగా ఉంటుంది. వేడిగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

జిల్లా పోస్టల్ ఏజెంట్ల అసోసియేషన్ ఏకగ్రీవం




మాట్లాడుతున్న ఎండి.జాఫర్ సాధిక్

ఒంగోలు సబర్బన్: జిల్లా పోస్టల్ ఏజెంట్ల అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు ఆదివారం ఒంగోలు నగరంలోని రామ్‌నగర్ ఒకటో లైన్‌లో ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో జిల్లా సదస్సు నిర్వహించారు. ప్రకాశం జిల్లా స్మాల్ సేవింగ్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పోస్టల్ ఏజెంట్స్) జిల్లా అధ్యక్షుడుగా షేక్ దరియా సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడుగా ఏ.శివ ప్రసాదు, సెక్రటరీగా కేవీ రమణయ్య, అసోసియేట్ సెక్రటరీగా ఎం.శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా కేవీ.మురళీధర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్(ఎస్ఎస్‌పీ) ఎండి.జాఫర్‌సాధిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఎన్నికల ప్రకటనలకు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరి

ఒంగోలు అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోటీచేసే అభ్యర్థులు వారి ప్రచార ప్రకటనలకు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వచ్చే రాజకీయ ప్రకటనలను ఎంసీఎంసీ క్షుణ్ణంగా పరిశీలిస్తుందన్నారు.

దగార్దన్.. దాష్టీకం



ఒంగోలులో అయన పేరు చెబితే జనం బాబోయ్ అంటారు.. త్రీమెన్ కమిటీ..ఫైవ్‌మెన్ కమిటీలు వేసి ప్రజలపై అరాచకాలకు దిగాడు. తన మాట వింటే సరి.. లేదంటే అంతే సంగతులు.. ఆయన పాలన అంతా బెదిరింపులు, దాడులతోనే సాగిపోయింది. ఈయన వేధింపులతో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే కాపులపై అణచివేత ధోరణి..ముస్లింలు..దళితులు..ఇలా అన్ని సామాజిక వర్గాల నేతలపై దాడులకు తెగబడ్డాడు. తన సామాజికవర్గం నేతలు మినహా మిగతా వారందరినీ వేధింపులకు గురిచేశారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన దామచర్ల జనార్దన్ పెత్తందారి పోకడలతో ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేశాడు. ఎప్పుడు ఏ గొడవ జరుగుతుందో, ఎక్కడ ఎవరి మీద దాడులు జరుగుతాయో తెలియని భయాందోళనలతో జనం బిక్కుబిక్కుమంటూ గడిపారు.

- అరాచకాలకు కేరాఫ్‌గా దామచర్ల
- త్రీమెన్, ఫైవ్‌మెన్ కమిటీలో అరాచకాలు
- దామచర్ల వేధింపులతో ఆర్యవైశ్య వ్యాపారి ఆత్మహత్య
- వంగవీటి రంగా విగ్రహావిష్కరణకు అడ్డంకులు
- కాపులపై గంజాయి కేసులు పెట్టి సతాయింపు
- ముస్లింలను నమ్మొద్దంటూ వివాదాస్పద వ్యాఖ్యలు
- మసీదుల నిర్మాణాలకు ఆటంకాలు
- దళితులకు ఇచ్చిన స్థలాల్లోకి వెళ్లకుండా దాడులు

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన దామచర్ల జనార్దన్ త్రీమెన్ కమిటీ, ఫైవ్‌మెన్ కమిటీలు వేసి ప్రజలపై విరుచుకుపడ్డాడు. మాట విని ప్రసాదాలు ఇచ్చుకుంటే సరేసరి.. లేకుంటే దామచర్ల గ్యాంగ్ ప్రత్యక్షమౌతుంది. మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ బేరసారాలు మొదలు పెడతారు. తమ మాట వినని వారిపై భౌతిక దాడులకు తెగబడేవారు. అంతేకాకుండా అధికారాన్ని అడ్డంపెట్టుకుని అధికార యంత్రాంగాన్ని ఉసిగొలిపి దుకాణాలపై దాడులు చేయించడం..కేసులు పెట్టించి వేధింపులకు గురిచేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి.

నగరంలో ఆర్యవైశ్యులు సుమారు 25 వేల మందికి పైగా ఉన్నారు. ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్న ఆర్యవైశ్యులపై దామచర్ల గ్యాంగ్ కన్నుపడింది, అంతే ఆర్యవైశ్యులకు కష్టాలు మొదలయ్యాయి. బంగారం వ్యాపారులు, వస్త్ర దుకాణాలు, ఫ్యాన్సీ , కిరాణా హోల్‌సేల్ షాపుల మీద సేల్స్ ట్యాక్స్, విజిలెన్స్, తూనికలు కొలతల అధికారుల దాడులు ప్రారంభమయ్యాయి. ఒక వ్యూహం ప్రకారం వ్యాపారుల మీద అధికారులను ఉసిగొల్పిన దామచర్ల గ్యాంగ్ ఆ తరువాత మధ్యవర్తులుగా ప్రత్యక్షమయ్యేవారు. అధికారులతో మాట్లాడి సమస్యను మేము పరిష్కరిస్తామంటూ డబ్బులు వసూలు చేసేవాళ్లు. గాంధీనగర్‌లో హార్డ్‌వేర్ వ్యాపారం చేసే పత్తి రామకృష్ణ అనే వ్యాపారిని అలాగే వేధింపులకు పాల్పడ్డారు. మాటిమాటికీ అతడి దుకాణం మీదికి అధికారులను పంపించారు. దాంతో విసిగెత్తిన రామకృష్ణ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బాలినేని శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలబడడమే కాకుండా తనవంతు బాధ్యతగా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఘటనతో ఒంగోలు నియోజకవర్గంలో దామచర్ల గ్యాంగ్ అరాచకాలపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ ఘటనలను ఆర్యవైశ్యులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు.

ముస్లింలను నమ్మొద్దంటూ వివాదాస్పద వ్యాఖ్యలు:

ముస్లింను ఉద్దేశించి దామచర్ల అనేకసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ముస్లింలు చెప్పుకుంటున్నారు. నగరంలోని బిలాల్ నగర్‌కు చెందిన ముస్లింలు ఒకపని మీద అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల వద్దకు వెళ్లినప్పుడు వారిని కించపరిచేలా మాట్లాడాడని ప్రచారం జరిగింది. సుజాతనగర్లో మసీదు నిర్మించుకోకుండా అడ్డుకున్నారని, మూడో డివిజన్‌లో మసీదులు కట్టుకునేందుకు దామచర్ల వద్దకు వెళితే మీకు మసీదులు ఎందుకు అంటూ అవమానించినట్టు ఆరోపణలు ఉన్నాయి. నగర పాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీసం ఒక ముస్లిం నాయకుడికి కూడా సీటు ఇవ్వలేదన్న విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల నగర శివారులోని శ్రీకృష్ణ నగరలో షేక్ రజియా అనే ఒక ముస్లిం మహిళ బ్యూటీషియన్‌గా చేస్తుంటారు. ఒంగోలు మార్గదర్శిలో మేనేజర్‌గా పనిచేస్తున్న కరణం నాగేశ్వరరావు భార్య మోహన దీప్తి, ముంద్రు లక్ష్మి నవత మరో ఇద్దరితో కలిసి చోరీకి పాల్పడింది. ఆ సందర్భంగా బ్యూటీషియన్‌పై యాసిడ్ పోసి, గొంతు నులుమి హతమార్చేందుకు ప్రయత్నించారు. ఈ ఘటన రాష్ట్రంలోనే సంచనలం సృష్టించింది. చోరీకి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయకుండా తనవంతు ప్రయత్నం చేశాడన్న ఆరోపణ ఉంది. అలాగే చంద్రబాబు అరెస్టు సమయంలో బండ్లమిట్టలో ఒక ముస్లిం యువకుడి దుకాణం మీదకు దాడి చేయించాడు. దుకాణం యజమాని ఏమాత్రం అప్రమత్తంగా లేకపోయినా అతని ప్రాణాలమీదకు వచ్చేది.

వంగవీటి రంగా విగ్రహాన్ని మున్సిపాలిటీలో వేసి అవమానం...

కాపులకు ఆరాధ్య దైవం వంగవీటి రంగా. రంగాకు కేవలం కాపులలోనే కాకుండా ఇతర పార్టీలు, కులాల్లో కూడా అనేక మంది అభిమానులు ఉన్నారు. దళితులు, ముస్లింలు రంగాను తమ సొంత నాయకుడిగా పరిగణిస్తుంటారు. అలాంటి వంగవీటి రంగా విగ్రహాన్ని నగరంలోని బలరాం కాలనీలో ఆవిష్కరించాలని కొందరు కాపు నాయకులు, చిరంజీవి అభిమానులు ఏర్పాటు చేసుకున్నారు. 2018 డిసెంబర్ 18న విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. విగ్రహావిష్కరణ ఏర్పాట్లను సైతం ఎమ్మెల్యేగా ఉన్న దామచర్ల అడ్డుకున్నారు. రాత్రికి రాత్రే రంగా విగ్రహాన్ని మున్సిపల్ కార్యాలయానికి తరలించి అవమానపరిచాడు. అంతేకాకుండా సీవీఎస్ రీడింగ్ రూంలో సభ్యుడైన చెంగలశెట్టి అశోక్ మీద గంజాయి కేసు నమోదు చేయించి ఇబ్బందులు పెట్టాడు. టీడీపీ హయాంలో కాపులకు రుణాలు రాకుండా నానా ఇబ్బందులు పెట్టాడని, త్రీమెన్ కమిటీ సంతకాలు లేకుండా రుణాలు మంజూరయ్యేవి కావని ఆరోపణలున్నాయి. ఒకవేళ రుణం మంజూరైనప్పటికీ త్రీమెన్ కమిటీకి చేతులు తడపాల్సి వచ్చేదని, ఆ కమిటీలో ఒక కమ్మ సామాజికవర్గ నాయకుడు కూడా ఉండేవాడని, ఈ రకంగా వసూలు చేసిన డబ్బులను దామచర్ల చెంతకు చేర్చేవాడని ఆరోపిస్తున్నారు.

మరో కారంచేడు చేస్తామంటూ దళితులకు హెచ్చరికలు...

నగరం నడిబొడ్డున నివశిస్తున్న దళితులను కారంచేడులో నరికినట్లు నరికి చంపుతామంటూ బెదిరించారంటే దామచర్ల గ్యాంగ్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడిందో అర్థం చేసుకోవచ్చంటున్నారు దళిత సంఘాల నాయకులు. కమ్మపాలెంలో నివశించే 119 నిరుపేద దళితులకు ఆనాటి ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇచ్చింది. ఈ స్థలాలపై కన్నేసిన దామచర్ల గ్యాంగ్ లబ్ధిదారులైన దళితులను ఆ స్థలాల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంది. ఇళ్లు కట్టుకొని కాపురం చేయాల్సిన స్థలాల్లో మురుగు కాలువలు నిర్మించడం వివాదానికి దారితీసింది. కమ్మపాలెంలో శిథిలావస్థలో ఉన్న మహిళల మరుగుదొడ్లను నిర్మించకుండా ఆయన గ్యాంగ్ అడ్డుపడుతుందని దళితులు మండిపడుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే దామచర్ల గ్యాంగ్ అగడాలు, అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. అప్పులు చేసి ఎగ్గొట్టడంలో దామచర్లను మించినోడు లేడంటారు ఆయన సన్నిహితులు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

- నియోజకవర్గ ఆర్యవైశ్య సమావేశంలో బూచేపల్లి
- ఆర్యవైశ్యులకు న్యాయం జగనన్నకే సాధ్యం
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్
- నా బిడ్డను మీ బిడ్డగా ఆశీర్వదించండి
- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



బూచేపల్లి కుటుంబాన్ని సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు



పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు

దర్శి: నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులందరికీ బూచేపల్లి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కుటుంబ సమేతంగా హాజరైన ఆర్యవైశ్యులు తామంతా వైఎస్సార్ సీపీకే మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్య వైశ్యులు చాలా సౌమ్యులని చెప్పారు. వివాదాలకు తావులేకుండా పని చేస్తారని అన్నారు. పది మందికి సాయపడే గుణం కలవారని కొనియాడారు. మీ అందరికీ సముచిత స్థానం కల్పించడమే కాకుండా వ్యాపారాల్లో ఎటువంటి ఇబ్బందులున్నా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి కానీ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కానీ ఆర్యవైశ్యుల్లో పేదలకు ఎప్పుడూ సాయం చేస్తామని హామీ ఇచ్చారు. మీకు ఏ అవసరం ఉన్నా నేరుగా నా ఇంటిని మీ ఇల్లుగా అనుకుని వచ్చి సహాయం పొందవచ్చన్నారు. మీకు ఏ ఇబ్బందులు వచ్చినా మీరు ఎలాంటి యుద్ధాలు చేయాల్సిన పని లేదన్నారు. మీరు మంత్రిగా నాకు సలహాలు, సూచనలు ఇస్తే మీ తరఫున నేను యుద్ధం చేస్తానని ఆర్యవైశ్యులను ఉత్సాహపరిచారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి మద్దతు ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఆర్యవైశ్యులతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని చెప్పారు. మీకు అన్ని వేళలా వ్యాపారాల్లో కానీ, ఇతర అవసరాల్లో కానీ మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులను అణగదొక్కిన వ్యక్తి చంద్రబాబు అని స్పష్టం చేశారు. జిల్లాలో టీడీపీ ఒక్క ఆర్యవైశ్యులకు కూడా టికెట్ ఇవ్వలేదని వైఎస్సార్‌సీపీ అన్నా రాంబాబుకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవించిందన్నారు. రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసి దివంగత కొణిజేటి రోశయ్యకు ఆర్థిక శాఖ మంత్రిగా ఇచ్చారన్నారు. అప్పట్లో చంద్రబాబు రోశయ్యను ఇబ్బందుల పాలు చేయాలని చూసిన సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. అలాగే ఆర్యవైశ్యులకు అవమానంగా ఉండే చింతామణి నాటకాన్ని నిలిపివేయాలని కోరినా చంద్రబాబు వినలేదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే చింతామణి నాటకం బ్యాన్ చేశారని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లడం వలనే ఆ డబ్బు రొటేషన్ జరిగి మనమంతా వ్యాపారాలు చేసుకోగలుగుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఆర్యవైశ్యులు వైఎస్సార్ సీపీకి అండగా ఉండి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీవాసవీ అన్నదాన సత్రాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, సూరె చిన్నసుబ్బారావు, మునగా ఆంజనేయులు, పానుగంటి కోటేశ్వరరావు, కొల్లా ఉదయభాస్కర్, పానుగంటి మోహన్‌రావు, దేవత గుప్తా, పెండ్యాల సాంబ, దేవతి శ్రీను,రాజేష్, సురేష్, శ్రీను, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు, డాక్టర్ రాఘవ, ఆర్యవైశ్య మహిళలు అరుణ, రజనీ, ఇందిరా, ఆదిశేషారత్నం, సుజాత, రమణ, నాగలక్ష్మీ, మంజుల, సౌజన్య, నాగ, శైలజ, మల్లేశ్వరి, కోమలి, లక్ష్మీ, వైదేహి, పూర్ణమ్మ, శివ, సునీత, హేమ, శ్రీలక్ష్మీ ఆర్యవైశ్య సంఘ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇబ్బంది రాకుండా చూస్తాం

- ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- వైఎస్సార్ సీపీలో చేరిన తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా
- వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాలని ముస్లిం పెద్దల దువా



కరిముల్లాకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పక్కన ప్రణీత్ రెడ్డి, ముస్లిం నాయకులు

ఒంగోలు టౌన్: తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. రెండు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో కీలక పాత్ర పోషిస్తూ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరించిన షేక్ కరిముల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సామరస్యంగా జీవిస్తున్న దేశంలోని హిందూ ముస్లిం సోదరుల మధ్య చిచ్చు రాజేసి విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు వైఖరిని వ్యతిరేకిస్తూ ఆ పార్టీతో తెగతెంపులు చేసుకున్నట్లు ప్రకటించిన ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, యువనేత ప్రణీత్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గతంలో తనతో కలిసి క్రియాశీలకంగా పనిచేసిన కరిముల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కరిముల్లా సొంత గూటికి వచ్చినట్లు భావిస్తున్నానని చెప్పారు. సమర్థుడైన ఆయన పార్టీ విషయంలో నిజాయితీగా పనిచేస్తాడని, ఇలాంటి నిజాయితీపరుడైన నాయకుడు తమ పార్టీలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తుందని, ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. కులమతాలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే జగనన్న ఏకైక లక్ష్యమని చెప్పారు. నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని విమర్శించిన చంద్రబాబు నేడు నేను కూడా అలాంటి పథకాలు అమలు చేస్తానంటూ మాయమాటలు చెబుతున్నాడన్నారు. 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు కనీసం ఒక్క హామీని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. జగనన్న మాట ఇస్తే చేసి తీరతాడని స్పష్టం చేశారు. అవ్వాతాతలకు ప్రతి నెలా ఇంటి దగ్గరకు తెచ్చి పింఛన్లు ఇస్తుంటే సహించలేక వలంటీర్ల మీద కోర్టులో కేసు వేయించిన కుళ్లబోతు చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. ఒంగోలులోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కోర్టులో కేసులు వేయించిన తెలుగుదేశం నాయకులకు గుణపాఠం చెప్పాలన్నారు.

ముస్లింలు టీడీపీని వీడాలి: కరిముల్లా

పదేళ్లుగా ముస్లింలను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న బీజేపీతో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకోవడం చాలా దారుణమని షేక్ కరిముల్లా అన్నారు. బీజేపీ నిజస్వరూపం తెలుసుకొని టీడీపీలోని ముస్లిం నాయకులంతా బయటకు రావాలని పిలుపునిచ్చారు. ముస్లింలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలంతా బీజేపీ బాధితులే అని, వారు కూడా టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న జగనన్న ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. లేకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, నిరుపేదలు కష్టాలపాలవుతారన్నారు. నగర అధ్యక్షుడు కఠారి శంకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్ షంషేర్ అలీ బేగ్, డైరక్టర్ షేక్ మహబూబ్, సయ్యద్ ఇస్మాయిల్, షాజహాన్, సయ్యద్ జలీల్, బాషా, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నగర కార్యదర్శి దర్శాసి హరిబాబు, జాయింట్ సెక్రటరీ కేవీ శేషారెడ్డి, అర్షద్ షేక్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను ఆదరిస్తా

- నాకు ఇవే చివరి ఎన్నికలు
- సిక్సర్ విజయానికి సహకరించండి
- 22, 26 డివిజన్ల ఆర్యవైశ్య ఫ్యామిలీస్ గెట్ టు గెదర్
- పాల్గొన్న వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి
- ముఖ్య అతిథిగా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి



మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి, పక్కన చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శిద్దా రాఘవరావు, కుప్పం ప్రసాద్

ఒంగోలు: ''ఆర్యవైశ్యులను ఆదరించడమే తప్ప సతాయించే మనస్తత్వం నాది కాదు. నాకు ఇవే చివరి ఎన్నికలు. సిక్సర్ విజయం సాధించటానికి అవకాశం ఇవ్వండి. మీ రుణం తీర్చుకుని ఈసారి అభివృద్ధి గొప్పగా చేసి చూపిస్తా'' అని ఒంగోలు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఒంగోలు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టణంలోని శివాలయం వద్ద వేమూరు కళ్యాణ మండపంలో ఆదివారం రాత్రి 22, 26 డివిజన్ల ఆర్యవైశ్య ఫ్యామిలీస్ గెట్ టు గెదర్ కార్యక్రమంలో బాలినేని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయాలు, ప్రచారాలు, విమర్శలు, ప్రతి విమర్శలు సహజమేనన్నారు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మీదే దృష్టి పెడతాను తప్ప ఎన్నికల సమయంలో జరిగిన ఘటనలు పట్టించుకోనన్నారు. గతంలో పట్టణంలో కరెంటు పోయిందంటే హత్యలు జరిగేవని, ఆ సమయంలో రౌడీయిజం బాగా ఉండేదని గుర్తు చేశారు. తరువాత తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అటువంటి సంస్కృతి దరిచేరకుండా జాగ్రత్త పడ్డానని, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవించేలా కృషి చేశానన్నారు. తనకు ఆర్యవైశ్యులంటే ఎంతో గౌరవమని వారి వ్యాపారాలపై అధికారుల ఒత్తిడి లేకుండా జాగ్రత్తలు తీసుకున్నానన్నారు. పట్టణంలో ప్రధానంగా తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.350 కోట్లు నిధులు మంజూరయ్యాయని పనులు కూడా ప్రారంభించినట్లు చెప్పారు. సుమారు రూ.400 కోట్లతో అండర్‌డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుకు కృషి చేశానని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆర్యవైశ్యులకు 370 మందికి ఇంటి పట్టాలు ఇచ్చానని ఇంకా 4 వేల మందికి ఇంటిపట్టాలు ఇవ్వటానికి అవసరమైన స్థం ఉందని చెప్పారు. ఇళ్ల స్థలాలు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్యవైశ్యులకు ఆరామక్షేత్రం నిర్మాణానికి సహకరించానని, ఏ సమస్య కోసం వచ్చినా పరిష్కరించానని తెలిపారు. పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ వాసన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుని వస్తే ఈసారి మంత్రి పదవి ఇస్తానని జగనన్న మాట ఇచ్చారని, వాసన్న తిరిగి మంత్రి అయితే నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్యవైశ్యులు అంటే తనకు ఎంతో అభిమానం, నమ్మకమన్నారు. తనను, వాసన్నను గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఆరామక్షేత్రం, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత వాసన్నదేనని, మనందరం వాసన్నను, చెవిరెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాలినేని, చెవిరెడ్డి, శిద్దాలను ఆర్యవైశ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ బాలినేని మనకు ఆరామ క్షేత్రం ఏర్పాటుకు కృషి చేశారు, ఇళ్లపట్టాలు ఇప్పించారు, పేదలకు తన సొంత నిధులతో పింఛన్లు అందిస్తున్నారు.. ఏ సమస్య వచ్చినా ఆదుకుంటున్నారు.. ఆయన సహాయాన్ని మరచిపోకుండా బాలినేని గెలుపునకు కృషి చేయాలని కోరారు. 22వ వార్డు కౌన్సిలర్ కారంశెట్టి రామపుష్పలత కిరణ్‌కుమార్, కుప్పం ప్రసన్న, డిప్యూటీ మేయర్ వేమూరి శ్రీనివాసులు(బుజ్జి), వేమూరి శ్రీనివాసులు, వేమూరి గణేష్, బాపూజీ కాంప్లెక్స్ చైర్మన్ కోడూరి సత్యం, కోడూరి కిషోర్, అమరా శ్రీనివాసులు, ఆరామక్షేత్రం చైర్మన్ మునగా కృష్ణారావు, వాయగండ్ల మోహన్‌రావు, ఇలీంద్ర శ్రీనివాసులు, జొన్నలగడ్డ వంశీ, కొత్తూరి కళ్యాణి, పొత్తూరి రంగనాథ్, తాతా మధు, మట్టా రాజా, గోనుగుంట జయకృష్ణ, పార్టీ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ టీజే సుధాకరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీకే సాధ్యం

- సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున



మంగమూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

సంతనూతలపాడు (చీమకుర్తి): రాష్ట్రంలో అన్ని వర్గాల్లోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని.. సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమవుతుందని సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల టీడీపీలో చేరిన బొంతా శివ మళ్లీ మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. అనంతరం పేర్నమిట్ట గ్రామం, ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో గడపగడపకు మన నాగార్జున కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు పార్టీ నాయకులు కత్తినేని విజయభరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనంపాడు గ్రామంలో గుండవరపు సుబ్బారావు కుమార్తె సాహితీప్రియ వివాహానికి హాజరైన మంత్రి మేరుగు నూతన దంపతులను ఆశీర్వదించారు. సాయంత్రం సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలో గడపగడపకు మన నాగార్జున కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రిని గ్రామ నాయకులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ దుంపా యలమందరెడ్డి, సీనియర్ నాయకులు చీమకుర్తి సొసైటీ అధ్యక్షుడు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, అబ్బూరి శంకర్రావు, తేళ్ల వీరభద్రరావు, దమ్మాల శ్రీను, 41 డివిజన్ ఇన్‌చార్జ్ కత్తినేని విజయభరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రావూరి లింగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కత్తినేని చెంచురామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, సూరం నాగేశ్వర్ రెడ్డి, రావూరి శ్రీనివాస్ రెడ్డి, 40 వ డివిజన్ కార్పొరేటర్ తెల్ల చంద్రశేఖర్, 42 వ డివిజన్ ఇన్‌చార్జ్ నూకతోటి ఈశ్వరరావు, సర్పంచ్ ఎస్ పుల్లయ్య, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కుంచాల అంజయ్య, ఉప సర్పంచ్ మారుతీ దేవి, ఎంపీటీసీ కే వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ చీకటి తిరుమల్ రావు, అట్లూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వన్యప్రాణిని చంపిన కేసులో నిందితుడి అరెస్టు

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట గ్రామ సమీపంలో గల అటవీ ప్రాంతంలో వన్య ప్రాణి కణితిని చంపిన కేసులో నిందితుడు మన్నెం రంగయ్యను దిగువమెట్ట డిప్యూటీ రేంజి ఆఫీసర్ వంశీక్రిష్ణ తన సిబ్బందితో నరుకుడు తిప్ప వద్ద పట్టుకున్నాడు. దిగువమెట్ట గ్రామానికి చెందిన మన్నెం రంగయ్య డిసెంబర్ 2022లో కణతిని చంపి పరారీలో ఉన్నాడు. ఆ కేసుకు సంబంధించి రంగయ్య అప్పటి నుంచి అటవీశాఖ అధికారులకు దొరక్కుండా తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో దిగువమెట్ట అటవీ ప్రాంతంలోని నరుకుడు తిప్పవద్ద ఉన్నాడని సమాచారం అందడంతో డీఆర్ఓ వంశీక్రిష్ణ అతడిని పట్టుకుని గిద్దలూరు అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. అనంతరం అతడిని గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా అతడికి మే 3వ తేదీ వరకు రిమాండ్ విధించి గిద్దలూరు సబ్ జైలుకు తరలించారు. వన్యప్రాణిని చంపి సంవత్సరం పైగా పరారీలో ఉన్న రంగయ్యను అతి కష్టం మీద పట్టుకున్న డిప్యూటీ రేంజర్‌ను అటవీ శాఖ ఉన్నతాధికారులు అభినందించారు.

అమ్మ.. డబ్బులివ్వలేదని!

● పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

రాచర్ల: కుటుంబ కలహాల కారణంగా శుక్రవారం పురుగు మందుతాగి ఆత్మహత్యా యత్నం చేసి.. చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం గౌతవరం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై వి.హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పార్శ వెంకట కిషోర్ (40) అనే వ్యక్తి 14 సంవత్సరాల క్రితం బేస్తవారిపేట మండలం, జగ్గంబొట్లకృష్ణపురం గ్రామానికి చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. తర్వాత మూడు సంవత్సరాలు కలిసి ఉన్నారు. 2013లో ఇంట్లో గొడవల నేపథ్యంలో భార్య లక్ష్మి పుట్టింటికి వెళ్లిపోయి అదే సంవత్సరం భర్త వెంకట కిషోర్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే ఫిర్యాదు సక్రమంగా లేకపోవడంతో కేసు కొట్టివేశారు. కాగా 2016లో మళ్లీ భర్తపై ఫిర్యాదు చేసి తన పుట్టింటిలోనే ఉంటోంది. ఇటీవల వెంకట కిషోర్‌కు భార్య ఫోన్ చేసింది. తన పుట్టింటిలో కూతురి ఫంక్షన్ ఉందని తెలపగా అతను జగ్గంబొట్లకృష్ణపురం గ్రామానికి వెళ్లాడు. కూతురి ఫంక్షన్ ఉందని కొంత డబ్బు అవసరం ఉందని, వెంటనే తీసుకుని రావాలని కోరింది. దీంతో వెంకట కిషోర్ గౌతవరం గ్రామానికి వచ్చి వెంకట కిషోర్ తల్లి పార్శ వీరమ్మను డబ్బులు అడిగాడు. ఇప్పటికప్పుడు తన దగ్గర అంత డబ్బు లేదని చెప్పడంతో వెంకట కిషోర్ మనస్తాపానికి గురై ఇంట్లో తలుపులు వేసుకుని పురుగు మందుతాగాడు. ఈ విషయాన్ని గుర్తించిన తల్లి వీరమ్మ వెంటనే ప్రత్యేక వాహనంలో గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం తరలించారు. పరిస్థితి విషమించగా ఒంగోలు తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలోనే మృతి చెందాడు. రాచర్ల ఎస్సై వి.హరిబాబు మార్కాపురంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీలోకి ఊపందుకున్న వలసలు


ఎమ్మెల్యే కేపీ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు, మహిళలు


తూర్పుగంగవరం గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివ

ముండ్లమూరు: దర్శి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసల ఊపందుకున్నాయి. ఆదివారం మండలంలోని వేంపాడు ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ నాయకులు గండి విజయబాబు, కావూరి ఏసుపాదం, అనపర్తి సలోమన్, దారా బాబు, వడ్డిపోగు అబ్రహం, నాగిపోగు వక్కలయ్యలతో పాటు 15 కుటుంబాల వారికి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో తమ కుటుంబాలకు లబ్ధి చేకూరాయని, ఆయన రుణంతీర్చుకునేందుకు పార్టీలో చేరుతున్నామన్నారు. **తాళ్లూరు (ముండ్లమూరు):** మండలంలోని తూర్పుగంగవరంలో టీడీపీకి చెందిన 35 కుటుంబాల వారు ఆదివారం దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన చాట్ల రవి, చాట్ల ఎలీషా, పేరుపాక గణేష్, చాట్ల థామస్, చాట్ల వీరయ్య, చాట్ల బెంనేళ్లు, చాట్ల జాషువా, చాట్ల లోకబాబు, చాట్ల నెహమ్యా, చాట్ల కోటేష్, చాట్ల విజయ్, చాట్ల ఏసుదాసు, పెద్దేటి వెంకటయ్య, చాట్ల రమేష్, చాట్ల కోటేశ్వరమ్మ, చాట్ల అంజలి, చాట్ల రాణి, పేరుపాక ప్రియాంక, చాట్ల సురేష్, చాట్ల స్వామితో పాటు మరో 35 కుటుంబాల వారికి వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. **కంభం:** ప్రతి ఇంటికి సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని గిద్దలూరు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ సమక్షంలో మండలంలోని చిన్నకంభం, దేవనగరం గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డానియేలు, గంగా, మార్క్, లక్ష్మయ్య, చంటి, విజయకుమార్, సుబ్బయ్య, లక్ష్మణ్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, హజరత్‌గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, హైకోర్ట్ న్యాది దేవరకొండ వెంకట్, ఆరీఫ్, క్రిష్ణ పాల్గొన్నారు.
యర్రగొండపాలెం: పట్టణంలోని పలు ముస్లిం మైనార్టీ కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. టీడీపీ సానుభూతిపరులైన వీరు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ముస్లింలకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తించి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ షేక్ మహబూబ్‌బీ, షేక్ మొహమ్మద్ కాశిం, షేక్ ఖుద్దూస్, షేక్ ఇస్మాయిల్, షేక్ అబ్దుల్లా, షేక్ యాసిన్, షేక్ కరీముల్లా, షేక్ సమీముల్లా, షేక్ షెక్షా, షేక్ అబ్దుల్లా, షేక్ నిసార్, షేక్ హన్ను ఉన్నారు. మండలంలోని వాదంపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎం.అంజి, కాపు సంఘ నాయకుడు నీలం పెద్ద సుబ్బయ్యలను టీడీపీ వర్గీయులు మభ్యపెట్టి తమ పార్టీ కండువాలు కప్పారు. వీరు కూటమితో రాష్ట్రం అభివృద్ధి చెందదని తెలుసుకుని తిరిగి సొంతపార్టీ అయిన వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కూడా తాటిపర్తి చంద్రశేఖర్ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, ఐ.వి.సత్యనారాయణ, కందూరి గురుప్రసాద్, యద్దపల్లి సుబ్బారావు, పబ్బిశెట్టి శ్రీను, ఏకుల మునలారెడ్డి, మొగల్ కరీముల్లాబేగ్, రోషిరెడ్డి పాల్గొన్నారు.
కంభం: స్థానిక పంచాయతీ పరిధిలోని సాదుమియా వీధి, చెన్నె కృష్ణమ్మ వీధిలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో 40 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చిక్కుడు శ్రీను, లక్కి సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, కేశవులు, గద్దె రాములు, శ్రీను, రంగా, నాగేశ్వరరావు, శేఖర్, గద్దె సురేష్, నాగార్జున, సుంకరి మస్తానయ్య, కందుల ఈశ్వరరెడ్డి, సొద్దల శ్రీను, రంగన్న, గోగుల శ్రీనులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, కొణతం సుబ్బారెడ్డి, మున్నా, దుబాయ్ రఫీ పాల్గొన్నారు
దర్శి: పట్టణంలోని 12వ వార్డులో టీడీపీకి ఆ పార్టీ నేతలు షాకిచ్చారు. 25 కుటుంబాలకు చెందిన సుమారు 75 మంది ఓటర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా ఆధ్వర్యంలో ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, పాణెం రహమాన్, అన్నవరపు రవి, లావునూరి శ్రీనివాసరెడ్డి, శేషం రమణయ్య, దారం కొండ పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లింలతో తాటిపర్తి చంద్రశేఖర్


ఎమ్మెల్యే కేపీ సమక్షంలో పార్టీలో చేరుతున్న చిన్నకంభం, దేవనగరం వాసులు


వేంపాడు గ్రామస్తులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న డాక్టర్ బూచేపల్లి


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: పట్టణంలోని 11, 12 వార్డులకు చెందిన 15 కుటుంబాల వారు సుమారు 50 మంది టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పాశం సురేష్, ఎస్‌కే ఖాశీం ఆధ్వర్యంలో కృష్ణ బలిజ, ముస్లిం సామాజిక వర్గాలకు చెందిన వారికి బూచేపల్లి శివప్రసాదరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని శివప్రసాద్‌రెడ్డి భరోసా ఇచ్చారు.


చెవిరెడ్డి నుంచి బీఫాం అందుకుంటున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

నేడు అన్నా రాంబాబు నామినేషన్

● ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి నుంచి బీఫాం అందుకున్న అన్నా

మార్కాపురం: వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థిగా అన్నా రాంబాబు సోమవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ద్వారా ఆయన బీఫాం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సోమవారం ఉదయం 10.30 గంటలకు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు హాజరై ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషేర్ ఆలీబేగ్, ప్రిన్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, గుంటక వనజాక్షి, హర్షిత, సిరాజ్, దొడ్డ భాగ్యలక్ష్మి, చాటకొండ చంద్ర, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమిని నమ్ముకుంటే కష్టాలే


పొదిలిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అనూష

పొదిలి రూరల్: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని నమ్ముకుంటే నట్టేటా ముంచుతాయని, అందుకే ఆ మూడు పార్టీల నాయకులకు వారిపైనే నమ్మకం లేక కూటమి పేరుతో గుంపుగా వస్తున్నారని వైఎస్సార్ సీపీ మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూషా అన్నారు. పొదిలి నగర పంచాయతీలోని ఎన్‌జీవో కాలనీ, ఫుల్లర్‌పేట, నవాబుమిట్టలో ఆదివారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత ప్రచారానికి వచ్చిన అనూషాకు స్థానిక మహిళలు స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరుగుతూ ఆమె ప్రజలకు వివరించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనరు ఎస్‌కే నూర్జహాన్ బేగం, గౌసియా బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ ఉన్నారు.

జీవరత్నానికి బూచేపల్లి నివాళి


జీవరత్నానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ బూచేపల్లి

దర్శి: ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జీవరత్నం ఆదివారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఎస్‌ఎస్‌పీ కాలనీలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. అన్నీ వేళలా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీవరత్నం పీడబ్ల్యూడీ కెనాల్ వర్కర్స్ రాష్ట్ర వ్యవస్థాపకులుగా, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా సుదీర్ఘకాలంగా పని చేశారు. ఆయన మృతికి పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

అన్నా నామినేషన్‌కు తరలి రావాలి

పొదిలి రూరల్: మార్కాపురంలో సోమవారం జరిగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి రావాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు పొదిలి మండలంలోని అన్ని గ్రామాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నామినేషన్‌కు రావాలన్నారు. రాంబాబు గెలుపే లక్ష్యంగా నాయకులు పని చేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోనేందుకు అందరూ కష్టపడాలన్నారు. సమావేశంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కొత్తూరి శ్రీను, అంబవరపు నారాయణరెడ్డి ఉన్నారు.

ఎన్నికల అధికారుల కళ్లకు గంతలు

● టీడీపీ రంగుతో ఉన్న ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా


తర్లుపాడులో పసుపు రంగు ట్యాంకర్


కొండారెడ్డిపల్లిలో పచ్చరంగుతో బెంచ్

తర్లుపాడు: మండలంలో ఎన్నికల అధికారులు కళ్లకు గంతలు కట్టుకొని తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కచ్చితంగా అమలు చేయాల్సి ఉండగా కొందరు అధికారులు పసుపు రంగుపై తమ మమకారాన్ని చూపిస్తున్నారు. తర్లుపాడులో పసుపు రంగు ఉన్న ట్యాంకర్లతో స్థానిక టీడీపీ నేతలు నీరు సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరా చేయడం తప్పులేదు కానీ ఎన్నికల సమయంలో టీడీపీ రంగు ఉన్న ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక టీడీపీ రంగుతో ఉన్న శిలాఫలకాలు, బోర్డుల విషయంలోనూ అధికారులు పక్షపాతం చూపుతున్నారు. గ్రామాల్లో గతంలో టీడీపీ రంగుతో ఏర్పాటు చేసిన బెంచీలు ఇప్పటికీ కొన్ని అలాగే దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

తురిమెళ్లలో టీడీపీకి షాక్

● వైఎస్సార్ సీపీలో చేరిన 120 ముస్లిం కుటుంబాలు


తురిమెళ్లలో ఎమ్మెల్యే కేపీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్న ముస్లింలు

కంభం: మండలంలోని తురిమెళ్ల పంచాయతీలో ముస్లింలు టీడీపీకి షాక్ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం ఎంపీటీసీ దనియాల్ ఖాసింబి, షేక్ రసూల్ ఆధ్వర్యంలో 120 కుటుంబాలు టీడీపీని వీడి గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో మైనారిటీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నారని, దివంగత నేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన నాలుగు శాతం రిజర్వేషన్‌లతో నేడు ఎంతో మంది ముస్లింలు ఉన్నత స్థితికి చేరుకుంటున్నారన్నారు. వైఎస్సార్ తనయుడిగా జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటూ చట్ట సభల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యేలం వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంజీ బీఈడీ కళాశాలల కరస్పాండెంట్ గఫార్ అలీఖాన్, నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జగన్

● మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారంలో డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని పెదరావిపాడు, తమ్మలూరు, బొప్పూడివారిపాలెం, కొమ్మవరం, అయోధ్యనగర్ గ్రామాల్లో ఆదివారం రాత్రి మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వంద శాతం హామీలు అమలు చేసిన ఏకైక సీఎం మన జగనన్నే అన్నారు. అన్ని వర్గాలకు ఆరాధ్య దైవమైన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతిపక్షాలను ఓటుతో భూస్థాపితం చేసేందుకే ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. సేవాగుణం ఉన్న భాస్కరరెడ్డి అన్న మనకి దొరకడం మన అదృష్టమన్నారు. కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జ్‌లు వెంకటరత్నం, నరసింహారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మనాగిరెడ్డి, వేముల పద్మాజానకి రామయ్య, మండల జెసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వరరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు గాదె నాసరరెడ్డి, ఎనుముల శ్రీనివాసరెడ్డి, శివరామిరెడ్డి, చొప్పరపు రామలింగయ్య, ఆకుమల్ల వెంకటరెడ్డి, తాతపూడి ఇమ్మానియేలు, నలబోతుల సుబ్బారావు, జ్యోతి సురేంద్ర, మంగమూరి సుబ్బారావు, మాదాల శివయ్య, సర్పంచ్ యింజం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.


తమ్మలూరులో డాక్టర్ బూచేపల్లి ప్రచారానికి భారీగా హాజరైన ప్రజలు

టీడీపీ సేవకు సిద్ధమైన 'అయ్యన్నకోట వీఓఏ'


టీడీపీలో చేరిన అయ్యన్నకోట వీఓఏ రాపూరి ధనమ్మ (వృత్తంలో ఉన్న మహిళ

పామూరు: ఎన్నికల కోడ్ అమలు సమయంలో ప్రభుత్వం నుంచి పారితోషికం పొందే వారు రాజకీయ పార్టీల్లో చేరడం గానీ, వారి తరఫున ప్రచారం చేయడం గానీ చేయరాదు. దీనిపై ఎన్నికల అధికారులు పదే పదే చెబుతున్నా పలువురు చెవికెక్కనున్నట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని అయ్యన్నకోట గ్రామానికి చెందిన రాపూరి ధనమ్మ వైఎస్సార్ క్రాంతిపథంలో వీఓఏగా విధులు నిర్వహిస్తోంది. ఆదివారం కనిగిరిలో టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సదరు వీఓఏ రాపూరి ధనమ్మ టీడీపీ కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో టీడీపీ కండువా వేయించుకుని టీడీపీలో చేరారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు విషయాన్ని ఏపీఎం రజనీకుమారి దృష్టికి తీసుకుపోయారు.